# 16

# 2 తిమోతి:
# దివిటీని క్రిందికి అందించుట

**శీర్షిక**

తన యౌవ్వనుడైన స్నేహితుడును ప్రయాణపు సహచారియునైయుండినవానికి పౌలు యొక్క రెండవ పత్రిక (1:2).

**పూర్వ చరిత్ర**

రెండవ ఉత్తరం తిమోతికి వ్రాస్తుండిన సమయంలో పౌలు రోములోను (1:17), చెరలోను ఉన్నాడు (1:8; 2:9). అసలైన "చెర పత్రికలు" అనేవాటినుండి ఈ ఉత్తరం యొక్క గళము బహు వ్యత్యాసంగా ఉంటుంది (ఎఫెసీయులకు: "క్రీస్తు, ఆయన సంఘము" అనే వ్యాసపు నోట్సు చూడు). చెర పత్రికలో, తాను విడుదల చేయబడతానని ఎదురు చూచాడు (ఫిలేమోను 22)! కాని ఈ పత్రికలో, అతని మరణం ఆసన్నమైయున్నట్టు అతడు నమ్మాడు (4:6నుండి.). సంభవాల వరుసను మనం శ్రద్ధగా పునర్నిర్మాణం చేస్తుండగా, రెండు సంవత్సరాల తరువాత పౌలు రోమా చెరనుండి విడిపించబడతాడు (అపొస్తలుల కార్యములు 28:30). ఆ మీదట అతడు విస్తృతంగా పర్యటిస్తాడు. ఆ కాలంలో అతడు 1 తిమోతి, తీతు అనేవాటిని వ్రాస్తాడు. క్రీ.శ. 64లో, రోము కాలిపోయింది. నీరో క్రైస్తవుల మీద నేరారోపణ చేశాడు. ఈ సందర్భంలో, త్రోయ వద్దనో (3:13) లేదా నికొపొలిలోనో (తీతు 3:12) పౌలు తిరిగి బంధింపబడి రోముకు తేబడ్డాడు. ఈ రెండవసారి బంధింపబడడం 2 తిమోతి పత్రికను వ్రాయడానికి అవకాశమేర్పడింది. కాలము క్రీ.శ. 64-65 ప్రాంతం.

ఈ పత్రిక వ్రాయబడే సమయానికి తిమోతి ఎక్కడున్నాడో నిశ్చయంగా చెప్పలేం. అప్పటికి అతడు ఎఫెసులో తన పనిని ముగించుకొని యింకెక్కడికో వెళ్లినట్టుంది (4:12).

తన యొద్దకు "త్వరగా రమ్మని" పౌలు తిమోతికి చెప్పాడు (4:9). "శీతాకాలము రాకమునుపు నీవు వచ్చుటకు ప్రయత్నము చేయుము" (4:21) అని సువార్త పని ప్రయాణంలో ఉన్న వృద్ధుడు విజ్ఞప్తి చేశాడు. శీతాకాలము రాక మునుపు తిమోతి రాలేకపోయినట్టయితే వసంత ఋతువు వచ్చేవరకు ప్రయాణం అసాధ్యమౌతుంది. ఇందులో గుప్తమైయున్న సమాచారమేమంటే, శీతాకాలానికి ముందు తిమోతి రాలేనట్టయితే, తిమోతి లేక మార్కు (4:11) యొక్క తోడును పౌలు ఎన్నడూ అనుభవించి ఉండేవాడు కాదు గదా. అంగీని గాని, చర్మపు చుట్టలను ఉపయోగించుకోడానికి వీలు లేకుండాపోయేది (4:13). అంటే, వసంత కాలం వచ్చేవరకు పౌలు బ్రదికియుండడు.

ఈ ఉత్తరం యొక్క ఉద్దేశం తన చేతనున్న మండుచున్న దివిటీని మరొకనికి అప్పగించగలిగిన సామర్థ్యముగల నమ్మకమైన యౌవ్వనుని చేతికి అప్పగించడమే (2:2). ఈ పని నిమిత్తము పౌలు తిమోతిని ప్రోత్సహించి బలపరచ ప్రయత్నించడం మాత్రమే కాదు, తన సొంత పరిచర్యను ఆటంకపరచడానికి ప్రయత్నించిన మనుష్యులను గూర్చి హెచ్చరించాలని కూడ అతడు కోరాడు. అన్నిటికి పైగా, తన సమస్త బాధలలో తనకు అండగానుండి తనను నిలబెట్టిన యేసునందలి తన విశ్వాసాన్ని వ్యక్తపరచనుద్దేశించాడు. ఆయనే తనకు యిప్పుడును సహాయము చేయునని పౌలు నమ్మిక కలిగియున్నాడు (4:8, 17, 18). తనకు అప్పగింపబడిన పనిలో నమ్మకమైనవాడుగా తిమోతి నిలిచినట్టయితే (4:1, 5, 22), అతనికి కూడ యేసు సహాయం చేస్తాడని యిందు గుప్తం చేయబడింది. ఈ ఉత్తరాన్ని పూర్తిగా అభినందించాలంటే, నిన్ను నీవు తిమోతి స్థానంలో పెట్టుకోవలసియుంటుంది. పౌలు స్థానంలో నిలిచి ఆ బాధ్యతను కొనసాగించడం ఎంత సవాలుతో కూడిన పనియో!

పారంపర్యం ప్రకారం, క్రీస్తు శకం 64 లేక 65లో పౌలు రోములో శిరచ్ఛేదనం చేయబడ్డాడు.

**అవుట్‌లైన్**

వందన వచనం (1:1, 2).

I. పౌలు తిమోతిని ప్రోత్సహిస్తున్నాడు (1:3–2:26).
   A. నమ్మకముగా ఉండు (1:3–18).
   B. దృఢముగా ఉండు (2:1–13).
   C. దేవునిచే అంగీకరింపబడినవాడవుగా ఉండు (2:14–26).

II. పౌలు తిమోతిని హెచ్చరిస్తున్నాడు (3:1–4:8).
   A. భ్రష్టత్వాన్ని గూర్చి జాగ్రత్తగా ఉండు (3:1–9).
   B. విశ్వాసం పట్ల పోరాడు (3:10–17).
   C. వాక్యమును ప్రకటించు (4:1–8).

ముగింపు మాటలు: గ్రీటింగ్స్, వ్యక్తిగతమైన విన్నపాలు, దీవెన (4:9–22).

**2 తిమోతికి వ్రాసిన పత్రికలోనుండి పాఠాలు**

తరచు ప్రత్యేకమైన ప్రాధాన్యతగల వ్యక్తి యొక్క "ఖ్యాతిగాంచిన చివరి మాటలు." లోకంలోని మహా ఘనులలో ఒకడైయుండిన అపొస్తలుడైన పౌలు యొక్క దాఖలు చేయబడిన చివరి మాటలు 2 తిమోతిలో మనకున్నాయి. ఈ మాటలు చదివి మరల మరల యోచించడానికి యోగ్యమైనవి.

ఈ పత్రిక యొక్క ప్రాముఖ్యమైన అంశం (మరియు 1 తిమోతి, తీతు యొక్క

కూడ) 1:14లో కన్పిస్తుంది: "నీకు అప్పగింపబడిన ఆ మంచి నిధిని (పదార్థమును) మనలో నివసించు పరిశుద్ధాత్మవలన కాపాడుము." "నిధి" అనేది దేవుని వాక్యపు నిధియని 13వ వచనం సూచిస్తుంది (1:13), అది పౌలుకు అప్పగింపబడినదే. "కాపాడమంటే" భద్రంగా ఉంచుమని. దేవుని వాక్యము మన కాపుదలకు అప్పగింపబడిన నిధియై ఉంటుంది. మనం దాన్ని మన జీవితాలతో భద్రపరచాలి!

ఈ ఉత్తరంలో దేవుని వాక్యము గట్టిగా నొక్కి వక్కాణించబడింది. అది దైవ ప్రేరేపణచే యివ్వబడింది (3:16, 17). దాన్ని మనం "సరిగా విభజించ" నేర్చుకోవాలి (2:15, KJV) లేదా "సరిగా చేపట్టాలి" (ASV). దాన్ని అలా చేయడానికి ఒకే మార్గం ఎడతెగక శ్రద్ధగా ఉపయోగించడమే.

2:24–26లో "ప్రభువు బానిస యొక్క" మనోహరమైన రూప చిత్రాన్ని మనం చూడగలం. ఇతరులకు ఉపదేశించడంలో మన స్వభావము, విధానము ఎలా ఉండాలో అందులో కన్పిస్తుంది.

3:1–7లో మాటలైతే నేటి హెడ్‌లైన్స్‌లోనుండి నేరుగా వచ్చినట్టు విన్పిస్తాయి, కదా?

మనకు అప్పగింపబడిన దేవుని వాక్యమనే నిధిని అంగీకరించి దానిని భద్రంగా కాపాడి ఉపదేశింపగల నమ్మకమైన యితరులకు కూడ అప్పగించునట్లు దేవుడు మనకు సహాయము చేయును గాక (2:2)!

## సహోదరా, విశ్వాసాన్ని కాపాడుకో!

## (2 తిమోతి 4:1-8)

పౌలు యొక్క చివరి మాటలు 2 తిమోతి 4లో కన్పిస్తాయి. సిలువ యొక్క యుద్ధ శూరుడు తన చివరి ఆదేశాలను యౌవనుడైన సైనికునికి అప్పగిస్తున్నాడు. పౌలు, తన విశ్వాసాన్ని కాపాడుకొని (7 వ.), దానినే చేయుమని తిమోతికి సవాలుగా ఉంచాడు. తిమోతి ఈ మాటలను తన కన్నీటితో చదివియుంటాడంటే సందేహించనవసరం లేదు.

సువార్తకు ఫుల్‌టైమ్ అప్పగించుకొన్న సువార్తికులకు ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉన్నా, 8వ వచనంలో పౌలు క్రైస్తవులందరికి వర్తింపజేస్తున్నాడు. మనకందరికి సువార్త అప్పగింపబడింది (మత్తయి 28:18–20; మొదలైనవి); గనుక, మనలో ప్రతి ఒక్కరు "విశ్వాసాన్ని కాపాడుకోవాలని" ఆదేశించబడ్డాం.

I. శుభప్రధమైన ఆదేశం: సువార్తను ప్రకటించు (3:16, 17; 4:1, 2)!
   A. మనం ఎప్పుడు ప్రకటించాలి? – సమయమందు అసమయమందు. ప్రజలు కావాలని కోరినప్పుడు, వారు కోరనప్పుడు.
   B. మనం ఏమి ప్రసంగించాలి?
      1. దోషంలో ఉన్నవారిని ఖండించాలి.
      2. పాపంలో కొనసాగేవారిని గద్దించాలి (1 తిమోతి 5:20). ఆలాటి

వ్యక్తులను గూర్చి పౌలు తీతుకు తెలిపాడు. "విశ్వాసవిషయమున స్వస్థులగు నిమిత్తము వారిని కఠినముగా గద్దింపుము" (తీతు 1:13).

3. దేవుని వాక్యానికి లోబడి నమ్మకంగా ఉండునట్లు అందరిని హెచ్చరించు. "వీటినిగూర్చి బోధించుచు, హెచ్చరించుచు సంపూర్ణాధికారముతో దుర్బోధను ఖండించుచు నుండుము ..." అని తీతు 2:15 అంటుంది.

C. మనం ఎలా ప్రసంగించాలి?
1. సంపూర్ణ దీర్ఘశాంతముతో.
2. సిద్ధాంతముతో.

II. ఒక తీక్షణమైన బెదిరింపు: భ్రష్టత్వం వస్తుంది (4:3–6; 1 తిమోతి 4:1–3).
A. భ్రష్టత్వానికి మెట్లు (3, 4 వచనాలు).
1. వారు హిత బోధను సహింపరు.
2. తమకు అనుకూలమైన బోధకులను జనులు సమకూర్చుకుంటారు.
3. సత్యమునుండి దోషానికి జనులు తొలిగిపోతారు (1 తిమోతి 1:4; 4:7; తీతు 1:14).

B. భ్రష్టత్వానికి పరిష్కారము: స్థిరమైన క్రైస్తవులు.
1. మెలకువగానున్నవారు.
2. శ్రమపడను వెనుకాడనివారు.
3. నశించినవారిపట్ల భారముగలవారు.
4. తమ సేవను కొనసాగించుకొంటూ సాగిపోయేవారు.

III. కదిలించే వాగ్దానం: బహుమానం వేచియుంది (4:6–8).
A. విశ్వాసాన్ని కాపాడుకున్నందున పౌలు నిండు నమ్మికతో ఉన్నాడు.
1. అతడు ప్రస్తుతాన్ని చూస్తుండగా (6 వ.; ఫిలిప్పీయులకు 2:17).
2. అతడు గతాన్ని చూస్తుండగా (7 వ.; 1 తిమోతి 6:12).
3. అతడు భవిష్యత్తుకు చూస్తుండగా (8ఎ వ.).

B. మన విశ్వాసాన్ని కాపాడుకున్నట్టయితే, మనం కూడ నమ్మిక కలిగియుండగలం (8బి వ.). హెబ్రీయులకు 6:10 యిలా అంటుంది, "మీరు చేసిన కార్యమును, మీరు పరిశుద్ధులకు ఉపచారముచేసి యింకను ఉపచారము చేయుచుండుటచేత తన నామమును బట్టి చూపిన ప్రేమను మరచుటకు, దేవుడు అన్యాయస్థుడు కాడు."

ముగింపు

"ఆయన ప్రత్యక్షతను మనం ప్రేమిస్తున్నామా"? పౌలు యిలా అన్నాడు, "ఇకమీదట నా కొరకు నీతికిరీటముంచబడియున్నది. ఆ దినమందు నీతిగల న్యాయాధిపతియైన ప్రభువు అది నాకును, నాకు మాత్రమే కాకుండ తన ప్రత్యక్షతను అపేక్షించువారికందరికిని అనుగ్రహించును" (4:8; ప్రకటన 22:20; 1 కొరింథీయులకు 16:22). క్రీస్తు రాకడ కొరకు మనం *ఆయత్తమేనా?* "వాక్యమును ప్రకటించుము; సమయమందును అసమయమందును *ప్రయాసపడుము;* ..." (2, 3 వచనాలు).